# ఈ భూమి మాదే..

## 1954 నుంచి యజమానులుగా మేమే ఉన్నాం..

- 18 ఎకరాల్లో ఒక్క సెంటు భూమి కూడా ఎవ్వరికీ అమ్మలేదు
- భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు.. రెవెన్యూ రికార్డులు అన్నీ ఉన్నాయి
- ఏజెన్సీ చట్టాలను అడ్డం పెట్టుకుని భూమిని కాజేయాలని చూస్తున్నారు
- కోర్టులో ఉన్న భూమిలో నిర్మాణాలు పనులు ఎలా చేపడతారు..?
- గొలుసుల వాళ్లవి అన్నీ లింకులే కొన్నవి, అమ్మినవి అన్నీ అవాస్తవాలే
- 18 ఎకరాలపై సీతారాములు డేగ కన్ను..
- మాకే అమ్మారని కొందరు.. మేమే కొన్నామని మరికొందరు హైడ్రామా
- కల్లూరి సంజీవరావు కుమారులు కల్లూరి మల్లేష్, చంద్రమౌళి, ఆయన మనవళ్లు

**చుంచుపల్లి, జనవరి30(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ పంచాయతీ పరిధిలోని 137/1, 137/3 నుండి 137/9 వరకు 18 ఎకరాల భూమి తమదేనని, 1954 నుంచి తమ తాత కల్లూరి కొమరయ్య యజమానిగా ఉండగా, ఆయన తదనంతరం తమ తండ్రి కల్లూరి సంజీవరావు(సంజయ్య) యజమానిగా కొనసాగుతున్నారని, ఈ భూమిలో ఒక్క సెంటు కూడా ఎవ్వరికీ అమ్మలేదని, ఏజెన్సీ చట్టాలను అడ్డుపెట్టుకుని కొందరి రాజకీయ పలుకుబడితో తమ భూమిని కాజేయాలని చూస్తున్నారని కల్లూరి సంజీవరావు కుమారులు కల్లూరి మల్లేష్, చంద్రమౌళి, ఆయన మనవళ్లు కల్లూరి కుమారస్వామి, కల్లూరి సంపత్‌తో పాటు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం విద్యానగర్ కాలనీలోని 18 ఎకరాల స్థలంలో చేపడుతున్న నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా కోర్టు పరిధిలో వివాదంలో ఉన్న భూమిలో కొందరు బడా నాయకులందరూ కలిసి తమ భూమిపై కన్నేసి ఏజెన్సీ చట్టాలను అడ్డు పెట్టుకుని తమకు కాకుండా చేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. 18 ఎకరాల్లో ఒక్క సెంటు భూమి కూడా తాము ఎవ్వరికీ అమ్మలేదని, భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు, రెవెన్యూ రికార్డులు అన్నీ ఉన్నాయన్నారు. 1967లో అప్పటి ఇల్లందు తహసీల్దార్ భూమిశిస్తు చెల్లించవలసిందిగా నోటీసులు జారీ చేయగా, దానికి సంబంధించిన భూమిశిస్తును సైతం చెల్లించిన రసీదులు ఇచ్చారని తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణ ధరణిలో ఉందని, పలుమార్లు సంబంధించిన తహశీల్దార్‌కు వినతిపత్రం ద్వారా వారసత్వంగా పట్టాదారు పాసుపుస్తకాలు తమ పేరున వచ్చే విధంగా మార్పిడి చేయాలని అర్జీ పెట్టుకున్నామన్నారు. దీనికి అట్టి 18 ఎకరాల భూమి కోర్టు వివాదంలో ఉన్నందున ఇవ్వలేమని మెమో ఇవ్వడం జరిగిందన్నారు.



**గొలుసుల వాళ్లవన్నీ లింకులే.. కొన్నవి, అమ్మినవి అన్నీ అవాస్తవాలే..**

18 ఎకరాలకు సంబంధించి గొలుసుల కుటుంబానివి అన్ని లింకులతో కూడుకున్నవేనని, వారు తమ వద్ద కొన్న దాఖలాలు లేవని, ఈ భూమిని కొన్నామని నకిలీ పత్రాలు సృష్టించి, వాటిని అడ్డం పెట్టుకుని 18 ఎకరాలలో రియల్ ఎస్టేట్ మాఫియాతో గొలుసుల మల్లయ్య లింకులు కలిపి అమాయక ప్రజలను మోసం చేస్తూ ఫ్లాట్లు చేసి అమ్మి రూ.లక్షలు దండుకున్నారని, వాటికి తమకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. అసలు ఈ భూమిని తాము వాళ్లకు కానీ, వేరే వాళ్లకు అమ్మిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు.

**18 ఎకరాలపై సీతారాములు డేగ కన్ను..**

18 ఎకరాల భూమి తతంగం తెలుసుకున్న సీతారాములు ఆ భూమిపై డేగ కన్ను వేశాడని, ఇందుకు భూమికి సంబంధించిన నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి పానకంలో పుడకలా మధ్యలో దూరి ఈ భూమి నాదేనని అజమాయిషీ చెలాయిస్తున్నాడని తెలిపారు. ఏజెన్సీ చట్టాలను అడ్డుపెట్టుకుని అటు అధికారులను, ఇటు కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నాడని, అమాయక ప్రజలపై జులుం ప్రదర్శిస్తున్నాడని విమర్శించారు. 18 ఎకరాలకు సంబంధించి ఇటు గొలుసుల కుటుంబానికి కానీ, బాదావత్ సీతారాములు కానీ ఎటువంటి సంబంధం లేదని, వారికి అమ్మలేదని, ఈ భూమిపై సర్వహక్కులు తమకే ఉన్నాయని, వారి వద్ద ఫ్లాట్లు తీసుకుని నిర్మాణం చేపడతున్న వారు ఈ భూ వివాదం హైకోర్టు పరిధిలో ఉన్నందున నిర్మాణాలు ఆపాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, 18 ఎకరాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూదని కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు ఫ్లెక్సీలు సైతం ఏర్పాటు చేశారని, ఆ ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తూ యథేచ్ఛగా బడా రాజకీయ నాయకుల అండదండలతో నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. 18 ఎకరాలకు సంబంధించిన భూవివాదం హైకోర్టు పరిధిలో ఉన్నందున, కోర్టు ఆదేశాలను గౌరవిస్తూ తీర్పు వెలువడి వరకు ఆ భూమిలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని కోర్టు తీర్పు అనంతరం జరిగే పరిణామాలకు మేము బాధ్యులము కామని కల్లూరి సంజీవరావు కుటుంబ సభ్యులు తెలిపారు.



# ఎండి.రజాక్‌కు ఘన సత్కారం

**కొత్తగూడెం, జనవరి30(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన ఎండీ రజాక్‌ను ఐఎన్టీయుసి నాయకులు చిలక రాజయ్య ఆధ్వర్యంలో పీవీకే 5 గని కార్మికులు శాలువాతో సన్మానించి పూలబొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కార్మికుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కష్టపడే రజాక్ కు కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయుసి భాద్యతలు అప్పగించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. క్రమశిక్షణ, అంకితభావం, కొత్తగూడెం ఏరియా కార్మిక సమస్యలపై అవగాహన కలిగి, ట్రేడ్ యూనియన్ లో ఎంతో అనుభవం వున్న రజాక్ ను ఏరియా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక చేసిన ఐఎన్టీయుసి ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్టీయుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ లకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా కార్మికులకు ఏ సమస్య వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరిస్తానని, ఐఎన్టీయుసి యూనియన్ బలోపేతానికి అందరు కలసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ సన్మాన



కార్యక్రమంలో చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, ఏరియా స్టోర్ పిట్ భాద్యులు నటరాజ్, వల్లాల సాంబమూర్తి, సారయ్య, సబ్బాని సంపత్, రామ్మోహన్ రావు, కొమ్ము సాంబయ్య, ఈ శ్రీనివాస్, ఎస్ రామస్వామి, బి శంకర్, సవీర్, వేణుగోపాల్, రాజకుమార్, నాగరాజ్, డి.రమేష్, సమ్మయ్య, సందీప్, కుమారస్వామి, సామల సందీప్, పాసి, మధుసూదన్, పొన్నాల కృష్ణమూర్తి, శ్రీరాములు, మేకల లక్ష్మణ్, రమాకాంత్, చిరంజీవి, గారె రమేష్, గంగరాజు, చిలికి రాజేష్, శంకర్, జాడిప్రసాద్, ఓం ప్రకాష్, చిన్నీ, నాగేశ్వరావు, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

పిడిఎస్‌యూ జనరల్ కౌన్సిల్ సమావేశాలను

# అడ్డుకోవడాన్ని ఖండిస్తున్నాం

**-ఎస్ఎఫ్ఐ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ**

**భద్రాచలం, జనవరి30(కెరటం ప్రతినిధి)**

భద్రాచలంలో జిల్లా విద్యారంగ సమస్యలపై చర్చించేందుకు పిడిఎస్‌యూ జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన జనరల్ కౌన్సిల్ సమావేశాలను, విద్యార్థుల ప్రదర్శనను పోలీసులు అడ్డకోవడాన్ని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. పోలీసులు అక్రమంగా విద్యార్థుల ప్రదర్శనను అడ్డుకున్నా రని, సమావేశ ప్రాంగణంలోకి వెళ్లి సమావేశాలకు అనుమతి లేదంటూ ప్రతినిధులను భయభ్రాంతులకు గురిచేసి చెల్లాచెదురు చేసారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛగా సభలు, సమావేశాలు నిర్వహించుకునే హక్కు ఉంటుందని, నేడు అధికారంలో ఉన్న పార్టీ డిసెంబర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాడు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గత ప్రభుత్వ నియంతృత్వం, అణచివేత,అక్రమ నిర్బంధాల నుంచి విముక్తి లభించినట్లు, రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవనం సాగించేందుకు అనువైన పరిస్థితులు కల్పించనున్నట్లు ప్రకటించిందని, కానీ రెండు నెలల గడవకముందే నిర్బంధం ప్రయోగిస్తున్నారని తెలిపారు. అక్రమంగా జిల్లా నాయకత్వాన్ని అరెస్టు చేసా రని, సమావేశాలను అడ్డుకున్నారన్నారు. విద్యారంగ సమస్యలపై చర్చిం చేందు కు ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశాలను పోలీసులు అడ్డుకో వడం ప్రజాస్వా మ్యాన్ని ఖూనీ చేయడమే ఇటువంటి అప్రకటిత అణచివేత ధోరణుల ను తీవ్రం గా ఖండిస్తున్నాము, పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

# డిపెండెంట్ ఉద్యోగుల పరిస్థితేంటి..!?

- జూనియర్ అసిస్టెంట్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి
- బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్



**కొత్తగూడెం, జనవరి30(కెరటం ప్రతినిధి)**

సింగరేణిలో ఎన్నికల కారణంగా నిలిచిపోయిన కారుణ్య నియామకాలు, ఎక్స్టర్నల్ ఉద్యోగులను వెంటనే డ్యూటీలోకి తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ సింగరేణిలో మెడికల్ బోర్డు ద్వారా అన్ ఫిట్ అయిన కార్మికుల స్థానంలో డిపెండెంట్లకు నియామక పత్రాలు ఇవ్వాలని,అదేవిధంగా నియామక పత్రాలు అందజేసి రెండు రోజులు విధులు నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కోరారు.తెలంగాలో కాంగ్రెస్ అధికాంలోకి వస్తే కొత్త ఉద్యోగాలు వస్తాయనుకుంటే కొత్త ఉద్యోగాలు రాకపోగా ఉద్యోగాలు వచ్చిన వారికి నియామక పత్రాలు ఇవ్వకుండా, సింగరేణి 177 ఎక్స్టర్నల్ ఉద్యోగాల భర్తీకి నియామకం జరిపిన యాజమాన్యం ఉద్యోగాల్లోకి తీసుకోకుండా కాలయాపన చేస్తుందని,ఉద్యోగ నియామకాల్లో ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు మెడికల్ టెస్టులు, ఇంటర్వ్యూ లు,కౌన్సిలింగ్ పూర్తి చేసుకోగా వారికి ఆఫీస్ ఆర్డర్లు కూడా ఇచ్చారని వారు జీఎం కార్యాలయాల్లో రిపోర్ట్ కూడా చేశారని ఎన్నికల కోడ్ నెపంతో నియామక పత్రాలు ఇచ్చిన వారిని విధుల్లోకి తీసుకోకుండా ప్రభుత్వం, సింగరేణి యాజమన్యం ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. సింగరేణి ఉద్యోగం రాగానే చాలా మంది చేస్తున్న ఉద్యోగాలకు రాజీనామ చేసి వచ్చారని ఇప్పుడు వారి పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిలా మారిందన్నారు.డిసెంబర్ 27 తో ఎన్నికల కోడ్ ముగిసిన ఇంకా విధుల్లోకి ఏందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి డిపెండెంట్ ఉద్యోగులకు,ఎక్స్టర్నల్ ఉద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి,అసెంబ్లీ అధ్యక్షుడు చేనిగరపు నిరంజన్ కుమార్,మాలోత్ వీరు నాయక్, వంగా రవిశంకర్,అల్లకొండ శరత్ తదితరులు పాల్గొన్నారు.





## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్
- స్వాతంత్ర్య సమరయోధులను స్మరిస్తూ జిల్లా ఎస్పీ కార్యాలయంలో నివాళి
- రెండు నిమిషాల మౌనం పాటించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్, అధికారులు, సిబ్బంది

**కొత్తగూడెం, జనవరి30(కెరటం ప్రతినిధి)**

అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. కేంద్ర హెూంశాఖ ఉత్తర్వుల మేరకు జాతీయ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు రెండు నిమిషాల పాటు జిల్లా కార్యాలయం అధికారులు,సిబ్బంది కలిసి మౌనం పాటించారు. ఎస్పీ సూచనల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ కార్యాలయాలు,పోలీస్ స్టేషన్లలో సిబ్బంది ఉదయం 11 గంటలకు రెండు నిమిషాల మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.అదేవిధంగా గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఏటా జనవరి 30న భారతదేశమంతా ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు.అమర వీరులను స్మరించుకోవడం దేశపౌరుల బాధ్యతగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, సీఐ వెంకటేశ్వర్లు, కార్యాలయం ఏవో జయరాజు, ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, రాజువర్మ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సుధాకర్, కృష్ణారావు, ఐటికోర్ సిబ్బంది, డీపిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## న్యాయ యాత్రకు సంఘీభావంగా

# కదిలిన మహిళాలోకం..

- తోట దేవి ప్రసన్న ఆధ్వర్యంలో గూడెంలో భారీ భారత్ జోడో న్యాయ ర్యాలీ
- భారీ సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు
- బిజెపికి బుద్ధి చెప్పడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి
- దేశంలో శాంతిని నెలకొల్పేందుకు రాహుల్ గాంధీ న్యాయ్ యాత్ర
- యాత్రకు మద్దతుగా మనమందరం ఉందాం
- మహిళా కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న



**కొత్తగూడెం, జనవరి30(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ నేత రాహుల్ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రకు సంఘీభావంగా మహిళా కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న ఆధ్వర్యంలో కొత్తగూడెం సూపర్ బజార్ సెంటర్ నిర్వహించిన ర్యాలీకి మహిళాలోకం కదిలివచ్చారు. కొత్తగూడెం సూపర్ బజార్ సెంటర్ దగ్గర గాంధీ మహాత్మునికి పూలదండతో వర్ధంతిని జరుపుకొని అక్కడి నుంచి నుంచి ర్యాలీ ప్రారంభించారు. రాహుల్ గాంధీ ఈ దేశం మనది ఈ దేశ ప్రజల క్షేమం మనది కాబట్టి వారి సమస్యలు తెలుసుకోవడానికి భారత్ జోడో న్యాయ యాత్ర చేపట్టగా, దానికి సంఘీభావనగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ.. ప్రేమను మాత్రమే పంచడం రాహుల్ గాంధీకి తెలుసు కాబట్టి అరాచకాలను మత విద్వేషాలను రెచ్చగొట్టే బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అని రాహుల్ గాంధీ పిలుపునిస్తూ భారత్ జోడో న్యాయ యాత్రను చేపట్టారన్నారు. ప్రజల ఆదరణ విశేష స్పందన ఓర్వలేక ప్రత్యక్ష దాడులకు పాల్పడ్డ బిజెపి గుండాలు దేనికి భయపడకుండా విజయుడై యాత్రను కొనసాగిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని తూట్లు పొడుస్తూ అరాచకాలకు తెరలేపితే వాళ్ళ భరతం పట్టి బిజెపి కబంధహస్తాల నుంచి భరతావని రక్షించడానికి రాహుల్ గాంధీ మన అందరిని చైతన్య పరచడానికి ముందుకు సాగుతున్నాడని తెలిపారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ దాకా 12 రాష్ట్రాలు కవర్ చేస్తూ 136 రోజులు 3970 కిలో మీటలు భారత్ జూడో యాత్రను చేపట్టారని, రెండో విడతగా భారత్ జూడో న్యాయయాత్రను పెరిగిన ధరలను నిరుద్యోగం ఏజెండాగా చేసుకొని దేశంలో విభిన్న జాతులు మతాలను ఏకతాటిపైకి తీసుకురావాలనే ముఖ్య ఉద్దేశంతోనే 15 రాష్ట్రాలు 67 రోజులు 110 జిల్లాలు 6 700 కిలోమీటర్లు యాత్ర సాగుతుందని పేర్కొన్నారు. ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు కూడా బిజెపి చేస్తున్నటువంటి అరాచకానికి ఎక్కడో ఒక దగ్గర బలిపశువుతున్నారని, ప్రతి ఒక్కరూ స్పందించి ముందుకు రావాలి అనే మహోన్నత కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ చేపట్టారని, ఆయనకు మద్దతుగా మనమందరం ఉందామని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నరసింగోలు శ్రీలక్ష్మి, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శులు బోడదివ్య, పంధాల సరిత, కమలమ్మ ధారావత్, బి బ్లాక్ పినపాక అధ్యక్షురాలు నాగమణి బర్ల, ఏ బ్లాక్ భద్రాచలం అధ్యక్షురాలుకళ్యాణి, మండల అధ్యక్షురాలు దారా సావిత్రి, సుశీలగుర్రం,బడుగు కృష్ణవేణి, సౌజన్య, రాజేశ్వరి, ఏసు మని, పద్మశ్రీ, సమ్మక్క, కొమరం మహాలక్ష్మి, శిరీష, హైమ, అనిత, జయసుధ, శారద, రాణి, జయ, జానకి, దేవకి, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# నాకు లాగే పద్మశ్రీ రావాలి..

- పర్యావరణ పరిరక్షణ విభాగంలో అవార్డు రావడం అభినందనీయం
- ఇదే స్ఫూర్తితో మరింత మొక్కలు నాటడంలో ముందుకు సాగాలి
- ప్రకృతి హరిత దీక్ష కార్యక్రమంలో ఓ అద్భుతమైనది
- పద్మశ్రీ వనజీవి రామయ్య
- చిన్నారి విశ్వామిత్ర చౌహాన్, మొక్కల రాజశేఖర్‌లకు వనజీవి దంపతుల సన్మానం



**కొత్తగూడెం, జనవరి30(కెరటం ప్రతినిధి)**

తనకు లాగే పద్మశ్రీ రావాలని, పర్యావరణ పరిరక్షణ విభాగంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు రావడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో మరింత మొక్కలు నాటడంలో ముందుకు సాగాలని, ప్రకృతి హరిత దీక్ష కార్యక్రమాన్ని రూపొందించి దానిలో అందరినీ భాగస్వామ్యం చేస్తూ.. వారు కూడా మొక్కలు నాటేలా చేయడం ఓ అద్భుతమైనదని పద్మశ్రీ వనజీవి రామయ్య అన్నారు. ఇటీవల గణతంత్ర దినోత్సవం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా చేతుల మీదుగా (ప్రకృతి హరిత దీక్ష) పర్యావరణ పరిరక్షణ విభాగంలో అవార్డు అందుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మూడ్ జయరామ్ నాయక్ తనయుడు, నాల్గున్నర సంవత్సరముల వయస్సు గల చిరంజీవి మూడ్ విశ్వామిత్ర చౌహాన్‌ను, అదేవిధంగా ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు, కొత్తగూడెం వనజీవి కొట్టూరు నుర్వి రాజశేఖర్ అలియాస్ మొక్కల రాజశేఖర్‌ను పద్మశ్రీ వనజీవి రామయ్య ఖమ్మంలో వారి ఇంటి వద్ద శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులు మాట్లాడుతూ.. చిన్నారి విశ్వామిత్ర చౌహాన్, మొక్కల రాజశేఖర్‌లకు భవిష్యత్తులో తన లాగా పద్మశ్రీ అవార్డు రావాలని ఆకాంక్షిస్తూ ఆశీస్సులు అందజేసి వారితో మొక్కలు నాటారు. మొక్కల రాజశేఖర్ రూపొందించిన ప్రకృతి హరిత దీక్ష, గ్రీన్ మెటార్ వెహికిల్ గార్డెన్, ఔషద మొక్కల గార్డెన్, అప్పుడే పుట్టిన బిడ్డకు డాక్టర్లచే మొక్కలు బహుకరించడం, కార్యక్రమాల్లో ముఖ్య అతిథులకు బొకేలకు బదులుగా మొక్కలు అందజేసే కార్యక్రమాలను తీసుకురావడం పట్ల అభినందనలు తెలిపారు.



## ఎస్పీ రోహిత్ రాజ్‌ను సత్కరించిన రెడ్డి సంఘం నాయకులు

**కొత్తగూడెం, జనవరి30(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని లక్ష్మీదేవిపల్లికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ ఎన్.వి.సుబ్బా రెడ్డి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్‌ను మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. గతంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పనిచేసిన కాలంలో చేసిన సేవలను గుర్తిచేసి కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ.ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఎం.డీ, డాక్టర్ నవీనఎకుమార్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కాసాని శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కిష్టారం, అంబేద్కర్ నగర్‌లో పర్యటించిన జీఎం

**కొత్తగూడెం, జనవరి30(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కిష్టారం గ్రామం, అంబేద్కర్ నగర్ గ్రామ వాసులతో వ్యక్తిగతంగా కలిసి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మెమొరాండం ద్వారా వారి సమస్యలను జిఎంకి విన్నవించారు. దానికి జీఎం సానుకూలంగా స్పందించారు. తరువాత కిష్టారం గ్రామ పెద్దలు అప్పారావు, పి.రాజు (ఈశ్వర్) సిహెచ్ రేణుక ఎంపీటీసీతో కిష్టారంలోనీ గవర్నమెంట్ స్కూల్, కమ్యూనిటీ హాలు,గ్రంథాలయాలను సందర్శించి పార్టీ మరమ్మత్తు పనులను చేస్తున్నటువంటి సంబంధిత అధికారులను పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సైలో బంకర్స్ నుండి బెస్ట్ రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ వాసులకు ఆరో ప్లాంట్, డ్రైనేజీ కాలువలు, చర్చికి ఇరువైపులా రేకుల షెడ్డు స్కూల్ షెడ్యూల్ రిపేర్ చేయవలసిందిగా సంబందించిన వారికి ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జిఎం జీవీ కోటిరెడ్డి, జేవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎస్ వెంకటాచారి, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ డి.రమణారెడ్డి, ఎస్సీ సివిల్ మదీనా పాష, ఇతర అధికారులు గ్రామవాసులు పాల్గొన్నారు.



## జాతి పితకు ఘన నివాళులు

**కొత్తగూడెం, జనవరి30(కెరటం ప్రతినిధి)**

మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రగతి నగర్‌లోని మానస వికాస్ స్కూల్లో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. స్కూల్ కరెస్పాండంట్ గోగినేని కవిత మాట్లాడుతూ భారత జాతి ఎల్లప్పుడూ గర్వించదగ్గ గొప్ప వ్యక్తి అయిన జాతి పిత మహాత్మ గాంధీ మరణించిన రోజున ఘన నివాళులుర్పించి స్మరించుకోవాలని చెప్పారు. కావున స్కూల్‌లోని ప్రతి ఒక విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మౌనం పాటించి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కోకరెస్పాండంట్ భార్గవ్ కుమార్, ప్రిన్సిపాల్ శ్రీవాణి, ఫర్జానా, రమాదేవి, దుర్గ, ఇందిర, గేసియ, అనూష, అపర్ణ, సాయి నవీన, సౌమ్య, దేవిక, హుస్సేన్, సురేష్, సతీష్, శిరీష, రేష్మ,కవిత, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.